క్లుప్తంగా

రక్షణ గోడ పనుల పరిశీలన



గోడ కడుతున్న ప్రాంతంలో పరిశీలిస్తున్న కార్పొరేటర్ బర్కత్ అలీ

మద్దిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు మద్దిపాలెం బీఆర్‌టీఎస్ మెయిన్ రోడ్డు పక్కనున్న ముస్లిం ల శ్మశానవాటిక రక్షణ గోడ పనులను బుధ వారం కార్పొరేటర్ బర్కత్ అలీ పరిశీలించారు. ఇటీవల కాలంలో రూ.10 లక్షలతో ఖబ్రస్థాన్ రిటైనింగ్ వాల్ పనులకు సంబంధించి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజ కవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బర్కత్ అలీ పనులను స్వయంగా పరిశీలించి తగు సూచనలిచ్చారు. వైఎస్సార్‌సీపీ 53వ వార్డు ఇన్‌చార్జి గుజ్జు వెంకటరెడ్డి, పలువురు ముస్లింలు ఆయన వెంట ఉన్నారు.

సీతమ్మధార రైతుబజార్ స్టాళ్లకు డ్రా



రైతులకు స్టాల్ నంబర్ టోకెన్లు అందిస్తున్న ఈవో వరహాలు

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్‌లోని 62 స్టాళ్లకు బుధవారం డ్రా తీశారు. వాటి టోకెన్లను రైతులకు ఈవో కొండబాబు అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్టాళ్లకు డ్రా తీసి కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్య క్రమంలో రైతుబజార్ సహాయకుడు, సతీష్, రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నాయుడు వీధిలో పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు నాయుడు వీధిలో సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ బుధ వారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 175 మీటర్ల పొడవు, 4 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శ్రీరామమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, స్థానిక నాయకులు సారిపిల్లి గంగరాజు, సారిపిల్లి సంతోష్, బోర గోవింద్, పాలిశెట్టి బుజ్జి, కాంట్రాక్టర్ శిరికి శ్రీను, సచివాలయ అడ్మిన్ లక్ష్మణ్, హరి, రామకృష్ణ, వార్డు నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

48వ వార్డులో విద్యుత్ సమస్యలపై వినతి



ఏఈ త్రినాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న గంకల అప్పారావు

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు కంచ రపాలెం కొండవాలు ప్రాంతాల్లో విద్యుత్ సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ బుధ వారం మద్రిపాలెం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్ త్రినాథ్‌కు బీజేపీ వార్డు అధ్యక్షుడు గం కల అప్పారావు వినతిపత్రం అందించారు. వేసవి దృష్ట్యా వార్డులో పర్యటించి విద్యుత్ సమస్యలను గుర్తించామని అప్పారావు తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పం దించారన్నారు.

పబ్లిక్ డిమాండ్

అధ్వాన రోడ్డుతో అవస్థలు



మాధవధార లేన్సమ్ గ్రీన్స్ రహదారి దుస్థితి

మద్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార లేన్సమ్ గ్రీన్స్‌కు ముందు నుంచి వెళ్లే రోడ్డు అధ్వా నంగా ఉంది. రాకపోకల సమయంలో స్థాని కులు, కార్లు, ద్విచక్ర వాహన చోదకులు, పాదచా రులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. రాత్రిపూట ఇబ్బందికరంగా ఉంటోంది. సంబం ధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మ తులు చేపట్టాలి.

– ప్రసాదరావు, మాధవధార

అపరిశుభ్రంగా కాలువలు

మద్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు మద్రిపాలెం పార్వతీనగర్‌లోని కాలువల్లో కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయింది. దాని నుంచి దుర్గం ధం రావడంతో స్థానికులు ఇబ్బం దులు పడుతు న్నారు. మూగజీ వులు ఆ చెత్తను తింటున్నాయి. కుక్కలు, పందులు కాలువ వద్ద చేరు తున్నాయి. పార్వతీనగర్ డీఎస్ఆర్ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొంది. దోమలు, ఈగల బెడద ఎక్కువగా ఉంటోంది. అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పారి శుధ్య అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలి.



పార్వతీనగర్ కాలువలో పేరుకుపోయిన చెత్త

– ఎం.వలీ, పార్వతీనగర్

వీధిలైటు వెలగక ఇబ్బందులు

మద్రిపాలెం: జీవీఎం సీ 53వ వార్డు మద్రి పాలెం శివన గర్‌లోని వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న పాన్ షాపు మలుపులో వీధి లైటు వెలగడం లేదు. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ ప్రమా దాలు జరిగే అవకా శాలు ఎక్కువగా ఉం ది. గతంలో ఈ సమ స్యపై పలుమార్లు 'సాక్షి'లో వార్త వెలువడింది. తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వదిలేయడంతో వీధిలైటు సమస్య మళ్లీ మొద టికొచ్చింది. సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి.



శివనగర్ మలుపులో వెలగని వీధిలైటు

నివాస్, శివనగర్

జగనన్నే మళ్లీ సీఎం కావాలని పూజలు



భద్రాచలంలో అమ్మవారి సన్నిధిలో పూజలు చేస్తున్న సంపంగి శ్రీనివాసరావు, డ్వాక్రా ఆర్పీలు

- భద్రాచలం చేరిన బస్సు యాత్ర

సీతంపేట: జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు సం పంగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖపట్నం నుంచి భద్రాచలం వరకు చేపట్టిన బస్సు యాత్ర బుధవారం భద్రాచలం చేరుకుంది. డ్వాక్రా ఆర్పీ ఎలు, స్థానిక మహిళా నాయకులతో కలిసి మంగ ళవారం ఉదయం సీతంపేట మూడు గుళ్ల నుంచి బస్సులో యాత్రకు బయలుదేరిన విషయం తెలి సిందే. మార్గమధ్యలో అనకాపల్లి నూకాలమ్మ, తలు పులమ్మ లోవలో అమ్మవార్లకు పసుపు కుంకుమ సమర్పించి మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రార్థిం చారు. అక్కడి నుంచి భద్రాచలం చేరుకుని సీత మ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించారు. సీతా రాములకు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. గత నాలుగేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరి గేలా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని వేడుకున్నారు. అనంతరం సంపంగి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరిట సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నారన్నారు. వాటి ప్రయోజ నాలు నేరుగా మహిళలకే అందజేస్తున్నారని గుర్తుచే శారు. లంచాలు, అవినీతికి తావులేకుండా సచివా లయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ పథకాలు అంద జేసి, ప్రజలందరి మన్ననలు అందుకున్నారని కొని యాడారు. అటువంటి గొప్ప నాయకుడే మరలా సీఎం కావాలని యాత్ర చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు భీమవరపు శ్రీనివాసరావు, నమ్మి పద్మా వెంకట్ పాల్గొన్నారు.

శ్రీనివాసుడి కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు



వైభవ వేంకటేశ్వర స్వామి

మురళీనగర్: ఎన్‌జీ జీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేం కటేశ్వర స్వామి ఆలయంలో శ్రీని వాసుడి కల్యాణో త్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తు న్నట్లు ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వైశాఖ శుద్ధ ఏకాదశి మే 1వ తేదీ నుంచి 5 వరకు ఉత్సవాలు జరపాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. 1వ తేదీన ఉదయం 5 గంటలకు త్రయాహ్నిక దీక్షతో పాంచరాత్రాగమ విధానంలో ఉత్సవాలు ప్రారంభ మవుతాయి. ఉదయం సుప్రభాత సేవ, ప్రాతఃకా లార్చన, బాలభోగం, మంగళాశాసనం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఋత్విగ్వరుణ, రక్షాసూత్ర బంధన, మృత్సంగ్రణం, అంకురార్పణ, పతాక ప్రతిష్ఠ, విశేష హోమం, మహానివేదన, మంగళాశా సనం నిర్వహిస్తారు. సాయంత్రం 5గంటలకు ఎదురు సన్నాహోత్సవం అనంతరం శ్రీవారి కల్యాణోత్సవం జరుపుతారు.మే 2న లక్ష మల్లె లార్చన, విశేష హోమం, సదస్యోత్సవం, 3న ఉదయం చక్రస్నానం, వసంతోత్సవం, సాయం త్రం 6 గంటలకు ఊంజల్ సేవ, 5న వైభవుడికి పౌర్ణమి పంచామృతాభిషేకం, సర్వాంగ వజ్రక వచంతో శ్రీవారి దర్శనం ఉంటుంది.

గడప గడపకు సంక్షేమ పథకాలు



జైభారత్‌నగర్‌లో సీఎం జగన్ పాలనపై ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్న కె.కె.రాజు



ఇందిరానగర్ వాసులకు సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న కె.కె.రాజు

కంచరపాలెం: గడప గడపకు సంక్షేమ పథకాలు చేరాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పనిచేస్తున్నారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సా ర్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ 48వ వార్డు కంచరపాలెం పరిధి ఇందిరానగర్, జైభారత్‌నగర్ ప్రాంతాల్లో బుధ వారం జగనన్నే మా భవిష్యత్తు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటిం టికీ ఆయన వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొండవాలు ప్రాంతాల్లో మెట్ల మార్గాలు, డ్రైనేజీలు, రక్షణ గోడలు అధ్వానంగా ఉన్నట్లు ప్రజలు వినతిప త్రాలు అందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కె.కె.రాజు హామీ ఇచ్చారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి సీఎం వైఎస్ జగన్ పాలనపై స్థానికుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఇంటింటా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ స్టిక్కర్లు అతికించారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి నీలి రవి, సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి, నాయకులు భూలోక్‌భాయ్, పి.పద్మా, అప్పారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పద్మావతి, లక్ష్మి, హరి నాథ్, మౌనిక, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చురుగ్గా 'జగనన్నే మా భవిష్యత్తు'



రామచంద్రనగర్‌లో మహిళకు కరపత్రం అందిస్తున్న పైడి రమణ

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డులో బుధ వారం జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిం చారు. 255 సచివాలయం పరిధి రామచంద్రనగ ర్‌లో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు, కన్వీనర్ పైడి రమణ, 256 సచివాలయం పరిధి లక్ష్మీనారాయణ పురం-2లో కన్వీనర్ జి.శ్రీనివాసరావు, 253 సచి వాలయాల పరిధి సత్యసాయినగర్‌లో కన్వీనర్లు సం తోషి, పార్వతి, రమ్య, కాలనీ అధ్యక్షుడు కారుకొండ రాజుల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన గురించి తెలియజేశారు. స్థానికులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందిం చారు. గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు రేపు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సొసైటీ ప్రతినిధులు

సీతంపేట: అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా ఈ నెల 14న పలు కార్యక్ర మాలు నిర్వహించనున్నట్టు సొసైటీ అధ్యక్షులు బొడ్డు కల్యాణరావు, ప్రధాన కార్యదర్శి జె.వి.ప్రభాకర్ తెలి పారు. కార్యక్రమ కరపత్రాలను రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం ఆవిష్కరిం చారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం-ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం అనే పిలుపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 14న ఉదయం 9.30 గంటలకు ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద అంబే డ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తామని చెప్పారు. 11 గం టలకు అంబేడ్కర్ భవన్ ప్రాంగణంలో ఆధునీకరిం చిన గ్రంథాలయాన్ని విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనా రాయణ ఆవిష్కరిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఎల్ఐసీ అంబేడ్కర్ విగ్రహం నుంచి అంబే డ్కర్ భవన్ వరకు ర్యాలీ అనంతరం అంబేడ్కర్ జయంతి మహాసభ జరుగుతాయన్నారు. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ముఖ్య అతిథిగా ప్రసంగిస్తార న్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు జి.స త్యనారాయణ, ఇంటి గురుమూర్తి, కడితి సాధు, పి.రాంబాబు, బి.గౌతంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

యువరథం స్క్రీన్‌పై సంక్షేమ పథకాల ప్రదర్శన

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డులోని ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'మా నమ్మకం నువ్వే జగన్' యువ రథం వాహనం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమా లపై వీడియో ప్రదర్శించారు. స్థానిక కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో కె.సత్యనారాయణ, వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.



యువరథం స్క్రీన్‌పై వీడియో ప్రదర్శనను తిలకిస్తున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు

కేంద్రీయ విద్యాలయంలో కర్ణాటిక్ వోకల్ వర్క్‌షాప్

తాటిచెట్లపాలెం: రూట్స్ టు రూట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తాటిచెట్లపాలెం కేం ద్రీయ విద్యాలయ వాల్తేర్‌లో కర్ణాటిక్ వోకల్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేవీ మ్యూజిక్ టీచర్ డాక్టర్ డి.వి.కె.జి.త్యాగరాజ్ ఆధ్వర్యంలో కర్ణాటక సంగీతంలో మెలకువలు నేరి ్పంచారు. అనంతరం సంస్థ ప్రతినిధులను కేవీ వాల్తేర్ ప్రిన్సిపాల్ కమల్‌జీత్ సత్కరించారు. విద్యా ర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బృహత్తర కార్యక్రమం..

రూట్స్ టు రూట్స్ సంస్థ 2004 నుంచి దేశ విదే శాల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా శాంతిని నెలకొల్పేందుకు పనిచేస్తోంది. ప్రతి ఒక్కరి, ప్రాం తాల సంస్కృతి సంప్రదాయాలను అర్థం చేసుకునే విధంగా సంస్థ ప్రతినిధులు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటివరకు సుమారు 22 వేల స్కూళ్లలో 2 కోట్ల మంది కంటే ఎక్కువ మంది విద్యార్థుల కోసం ఇటువంటి సం గీత కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల ఈ సం స్థ బృహత్తర కార్యక్రమాన్ని కేంద్రీయ విద్యాల యాలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, ఆర్మీ పబ్లిక్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పరిచయం చేసింది.



రూట్స్ టు రూట్స్ సంస్థ ప్రతినిధులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ కమల్‌జీత్, త్యాగరాజు

జిల్లా జడ్జిని కలిసిన సీపీ త్రివిక్రమ్ వర్మ



జడ్జి గోపికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ త్రివిక్రమ్ వర్మ

దొండపర్తి: విశాఖ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సి.ఎం.త్రివిక్రమ్ వర్మ బుధవారం జిల్లా జడ్జి జి.గోపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ-1 విద్యాసాగర్‌నాయుడు, డీసీపీ-2 ఆనందరెడ్డి, డీసీ పీ(క్రైం) నాగన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

జగదాంబ: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి 12.30 గంటలకు జరిగింది. హార్బర్ స్టేషన్ పరిధి సీ పోర్టు కనెక్టింగ్ బ్రిడ్జిపై నుంచి ఓ వ్యక్తి జారిపడి మృతి చెందినట్టు హార్బర్ పోలీసులు తెలిపారు. వ్యక్తి నీలం, నలుపు రంగు గళ్ల షర్టు, నీలం రంగు జీన్‌ప్యాంట్ ధరించి ఉన్నాడు. వయసు 40 ఏళ్లు ఉండొచ్చని, వివరాలు తెలిసిన వారు 94407 96013, 98495 89880 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.

16 నుంచి సింహగిరిపై చందనం అరగదీత

- మూడు మణుగులు అరగదీసేందుకు ఏర్పాట్లు



ఆలయ బేడా మండపంలో సిద్ధం చేసిన శానలు

సింహాచలం: సింహగిరిపై తొలివిడత చందనం అరగదీత కార్యక్రమాన్ని ఈ నెల 16 నుంచి శాస్త్రో క్తంగా నిర్వహించనున్నట్టు సింహాచలం దేవస్థానం ఏఈవో ఇజిరోతు శ్రీనివాసరావు బుధవారం తెలి పారు. ఆ రోజు ఉదయం 6.30 గంటలకు ఆలయం లో తొలి చందనం చెక్కకు పూజలు నిర్వహించిన అనంతరం అరగదీత ప్రారంభమవుతుందని తెలి పారు. పన్నెండు మణుగుల చందనం (480 కిలోలు చందనం)లో ఉండే శ్రీ వరాహ లక్ష్మీనృసిం హస్వామి ఒక్క వైశాఖ శుద్ధ తదియ రోజు (చంద నోత్సవం రోజు) మాత్రమే నిజరూప దర్శనాన్ని అందజేస్తారు. అదే రోజు రాత్రి స్వామికి తొలివి డతగా మూడు మణుగుల చందనాన్ని (120 కిలోలు) సమర్పించి మళ్లీ నిత్యరూపభరితున్ని చేస్తారు. తదుపరి వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ పౌర్ణమి రోజుల్లో మరో మూడేసి మణుగుల చందనాన్ని (120 కిలోల చొప్పున) స్వామికి సమర్పిస్తారు. ఈ నెల 23న చందనోత్సవం కావడంతో ఆ రోజు రాత్రి తొలివిడతగా సమర్పించేందుకు కావాల్సిన చంద నాన్ని సమకూర్చేందుకు ఈ నెల 16వ తేదీ నుంచి అరగదీతను చేపట్టనున్నారు. ఈ మేరకు ఆలయ బేడా మండపంలో అరగదీతకు వీలుగా శానలను ఏర్పాటు చేశారు.

ఆలోచింపజేసిన 'వెండి అంచులు'

మద్దిలపాలెం: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడ మీ(వీఎండీఏ) ఆధ్వర్యంలో పైడా కౌశిక్ రాష్ట్ర స్థాయి నాటక పోటీలు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో బుధవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ పోటీలకు వీఎండీఏ అధ్యక్ష, కార్యద ర్శులు ఎం.ఎస్.ఎన్.రాజు, డాక్టర్ గుమ్మలూరి రాం బాబు, ట్రస్టీ పైడా కృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం తాడేపల్లికి చెందిన అరవింద ఆర్ట్స్ ఆధ్వర్యంలో వెండి అంచులు నాట కాన్ని ప్రదర్శించారు. పల్లూరూ శివప్రసాద్ రచిం చిన ఈ నాటకానికి గంగోత్రిసాయి దర్శకత్వం వహించగా.. సంగీతం సత్యనారాయణమూర్తి సమ కూర్చారు. ఏడు పదుల దాటిన వయసులో పురు షుడు తనకంటే చిన్నది అయిన మహిళను పెళ్లి చేసుకోవచ్చా అనే అంశంపై ప్రదర్శించిన నాటక అందరిని మేల్కొలిపింది.

➡ అనంతరం రెండో నాటకంగా పెందుర్తికి చెందిన శ్రీనటరాజ డ్రమటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనుకోని అతిథి నాటకాన్ని ప్రదర్శించారు. దీనిని రావి నాగేశ్వరరావు రచించగా, పిళ్లా సన్యాసిరావు దర్శకత్వం వహించారు. మనిషి బతకడానికి కావ ల్సింది డబ్బే కాని.. డబ్బే సర్వస్వం కాదనే ఇతి వృ త్తంతో సాగిన ఈ నాటకం ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది.



వెండి అంచులు నాటకంలో ఓ సన్నివేశం

ఎరుకుమాంబకు జలాభిషేకం



ఎరుకుమాంబ అమ్మవారికి జలాభిషేకం చేస్తున్న భక్తులు

సీతమ్మధార: దొండపర్తిలో వెలసిన ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం ఉదయం ఈవో రమాబాయి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల స్వహస్తాలతో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అర్చకుడు శ్రీనివాస్ భక్తుల నామగోత్రాలతో పూజాధికాలు జరిపారు. ఎరుకుమాంబ అమ్మవారు కలియుగంలో వెలసిన పార్వతీదేవిగా భక్తులు భావించి ప్రతి బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 3 నుంచి 6 వరకు పసుపు నీళ్లతో అభిషేకం చేయడం ఆచారంగా వస్తోంది.

ఘనంగా సత్యసాయిబాబా రథయాత్ర



రథయాత్ర ప్రారంభిస్తున్న సత్యసాయి భక్తులు

సీతమ్మధార: సత్యసాయిబాబా శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నక్కవా నిపాలెం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టపర్తి నుంచి వచ్చిన రథం వద్ద ఘనంగా పూజలు చేసి యాత్ర ప్రారంభించారు. నక్కవానిపాలెం నుంచి సత్యం జంక్షన్ వరకు రథ యాత్రకు హారతులిచ్చారు. దారి పొడవునా భక్తిశ్రద్ధలతో భక్తులు భజనాలు, సంకీర్తనలు చేశారు.

టెండర్ ప్రకటన

విశాఖపట్నం జిల్లా అప్పయ్యనగర్‌లో వేంచేసియున్న శ్రీ భూసమేత విజయ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం నందు ఈ క్రింది తెలిపిన పనుల కొరకు వ్యక్తులను సప్లై చేయుటకు సెక్యూరిటీ అండ్ మ్యాన్ పవర్ ఏజన్సీలనుండి టెండర్లు కోరబడుచున్నవి.

1) క్లెరికల్ అసిస్టెంట్ కం డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1	2) నైట్ సెక్యూరిటీ - 1
3) స్వీపర్లు - 2	4) గోశాల గార్డు - 1

ఆసక్తిగల ఏజన్సీలు తమ టెండర్‌ను తే.21-04-2023ది. ఉదయం 11 గం॥ల లోగా దేవాలయం వద్ద నున్న టెండరు బాక్సులో వేయవలెను. అదే రోజు 12 గం॥ల కు టెండర్లు తెరచి ఉన్నతాధికారుల ఆమోదం కొరకు పంపబడును. ఆమోదం వచ్చిన తదుపరి టెండరు ఖరారు చేయబడును.

తేది: 12-04-2023

ఇట్లు కార్యనిర్వాహణాధికారి

'మోదీ పాలన అంతం కావాలి'

అల్లిపురం: దేశంలో మోదీ పాలన అంతం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జ గ్గునాయుడు, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజుతో కలిసి బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రచార జాతా పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్టీల్ ప్లాంట్ కోసం ఢిల్లీ యాత్ర చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాలను నిరసిస్తూ ఈ నెల 14 నుంచి 30 వరకు సీపీఐ, సీపీఎం సంయుక్తంగా ప్రచార భేరి పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సిరులతల్లికి సహస్ర తులసీదళార్చన నేడు

డాబాగార్డెన్స్: బురుజుపేట కనకమహాలక్ష్మి దేవాలయంలో ప్రతి గురువారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసీదళార్చన నిర్వహించను న్నారు. భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0806091లో చెల్లించా లి. భక్తుల వివరాలు 89855 15989 నంబర్‌కు వాట్సాప్ చేయాలి.